# వ్యాకరణమువారు

పదిహేనవ శతాబ్దము చివర.

గోదావరీ ప్రాంతములో కాకరపర్రు అని ఒక అగ్రహారము.

అందులో వీరభద్రశాస్త్రి అనే చిన్న బ్రాహ్మణ కుర్రవాడుండెడివాడు.

అతనికి తొమ్మిది ఏండ్ల వయస్సు.

ఆ రోజులలో చదువుకొనుటకు కాశికి పోవుచుండిరి. ఈ కుర్రవానికి చదువునందభిలాష కలిగి, తల్లిదండ్రులతో చెప్పకుండ, ఒక తెల్లవారు ఝామున బయలుదేరి, కాలి నడకన కాశికి ప్రయాణమైనాడు. ప్రయాణ మారునెలలు సాగినది. ఈ ఆరు నెలలు, దారిలో తాను పండితుడైనట్లు, దేశ వ్యాప్తమైన కీర్తి పొందినట్లు కలలు కనుచుండెను.

చివరకు ఒకనాటి సాయంత్రమున కాశి పొలిమేర ప్రాంతమునకు చేరినాడు.

## విశ్వనాథ అచ్యుతదేవరాయలు

ఇప్పటికివలెనే, ఆ కాలమున గూడ కాశికి పోవుటకు రెండు దారులు. ఒకటి నాగపూరు, భోపాలుల మీదుగా, రెండవది ఒరిస్సా, బెంగాలు దేశముల మీదుగ. కాశీ పట్టణములో గంగ ఉత్తర దక్షిణములుగ ప్రవహించి, పట్టణమును రెండు సగభాగములు చేయుచున్నది. గంగకు పడమటి వైపున విశ్వేశ్వరాలయము, అన్నపూర్ణ సత్రము, తూర్పున కాశిరాజు సౌధము, ఊరికి దూరముగా పురాంతక భూములు. అన్నపూర్ణ సత్రమాకాలములోయావద్భారత దేశమున ప్రసిద్ధము. విశాలమైన చావడులు, వందల కొలది గదులు. భారత దేశమున అన్ని ప్రాంతములనుండి వచ్చిన విద్యార్థులకు వసతిగా నుండెడిది. విద్యార్థులకేగాక, యాత్రికులకేగాక, ఎవరు వచ్చినను, భోజనము దొరికెడిది. అంత ఖర్చును, ఆ మహా పట్టణములోని ధనవంతులును, కాశి రాజును భరించెడివారు. కాశికి వచ్చిన ప్రతి విద్యార్థియును అన్నపూర్ణ సత్రములోననే వసతి. అధ్యాపకులు మాత్రము దేవాలయములలోగాని, వేరు వసతులలోగాని వసించెడివారు. విద్యార్థులు అధ్యాపకులవద్ద పాఠములైన తరువాత, తిరిగి అన్నపూర్ణ సత్రమున కేతెంచెడివారు.

ఓఢ్ర, వంగ దేశముల మీదుగా వచ్చిన వీరభద్ర శాస్త్రి తూర్పు దిక్కుగా కాశి చేరెను. అతను కాశి ప్రాంతము చేరెడి సమయమునకు ప్రొద్దు వాటారి, దీపములు పెట్టు వేళ అయ్యెను. దూరముగా కనపడుచున్న మేడలు క్రమముగా మాయమయి, వాటిలోని దీపములు మాత్రము నక్షత్రములవలె మినుకు మినుకుమను చుండెను. ఊరు దగ్గరకు వచ్చిన తరువాత శాస్త్రికి తొందర ఎక్కువై, ఊరి వైపునకు పరుగులు పెట్టెను. ఆ విశాలమైన బయలులో ఒంటిగా ఒక పెద్ద మేడ. మేడ నిండ దీపములు. పెద్ద ధనవంతుని గృహమువలె నున్నది. లోనికి పోయి, రాత్రికి వసతి నడుగుదుమా యన్న ఊహ వచ్చెను. మెట్ల దాక పోయి 'కానిమ్ము ఊరిలోనికే పోదమని' శాస్త్రి తిరిగి దారి పట్టెను. వెనుక నుంచి 'అబ్బాయీ! అబ్బాయీ!' అని పెద్దగా పిలుపు వినిపించెను. వెనుతిరిగి చూచిన శాస్త్రికి మేడ మీద నుండి తొంగి చూచుచున్న బ్రాహ్మణుడు కనిపించెను. ఎర్రని జరీ అంచుల శాలువ. చెవులకు బంగారు కుండలములు, ముఖమున విభూతి. దబ్బ పండువంటి శరీర చ్ఛాయ. మొగిలు గర్జన వంటి ఆయన పిలుపునకు శాస్త్రి మేడ మెట్లెక్కెను. పెద్ద సింహ ద్వారము. మెట్ల కిరువైపుల గోడలమీద రంగులతో లతలు, పుష్పముల చెక్కడములు, లెక్కలేనన్ని దీపము లా సౌధములోన పట్టపగలు చేసెను.

"నాయనా మీ దేయూరు?"

"మాది కాకరపర్తి యగ్రహారము."

"నీ పేరేమి బాబూ?"

"నా పేరు వీరభద్రశాస్త్రి. మా యింటి పేరు వ్యాకరణమువారు. మాది తెలుగు దేశములో పండిత వంశము. నేను వ్యాకరణ శాస్త్రము చదువుకొనుటకై కాశి కేతెంచుచున్నాను."

పండితుని ముఖము వికసించెను. "ఏ గురువు వద్ద చదివెదవు?"

"నేనింకను నిర్ణయించలేదు. ఈ మహా పట్టణములో నెవరైనను దొరకకపోదురా?"

"నాయనా! నేను వైయ్యాకరణిని. నేను చెప్పెదను. చదువు కొనెదవా?"

శాస్త్రికి వెదుకబోయిన తీవ కాలికి తగిలెను. తల ఊపెను.

"నాయనా! నాకు తెలియును. వ్యాకరణమువారు తెలుగు దేశములో తరములుగా ప్రసిద్ధులైన పండితులు. మీ తాత తండ్రులందరు ఈ ఊర చదివినవారే. నా పేరు భట్టోజీ దీక్షితులు. ఈ రోజు వైశాఖ శుద్ధ దశమి. ఈ సమయమునకు చక్రము కట్టినాను. దేవ గురువైన బృహస్పతి ఉచ్చలోనున్నవాడు. ఆచమించి రమ్ము. మొదటి పాఠము చెప్పెదను."

శాస్త్రి దొడ్డిలోనికి పోయి శుచియై వచ్చెను. దీక్షితులు "మనస్సంకల్పము, సంకల్పము మనోమయ కోశమునుండి నాభికి వచ్చుట, నాభి నుండి భిన్న నాడుల సంకోచ వ్యాపకముల వలన వాయు సంచలనము, వాయువు కంఠమును చేరుట, కంఠస్థానమున వాయువు ధ్వనియగుట, నోటియందు దంత తాలవ్యాదుల చలనముచేత ధ్వని అక్షరమగుట—" పాణిని ప్రథమసూత్రములను చెప్పెను. మేధావి అయిన శాస్త్రికి ఆనందమయినది. పాఠము పూర్తి అయినది. గురువు "నాయనా! గురువుగా నాదొక నియమమున్నది. దానిని నీవు పాటించవలెను. రోజును రాత్రి పూట మాత్రమే పాఠము జరుగును. పగ లీ ప్రాంతములకు రాగూడదు. పాఠమునకు నాగా వుండకూడదు. తక్కిన గురువులు 6 ఏండ్లలో చెప్పెడి విద్య నీకు 6 నెలలలో చెప్పెదను. ఈ నియమము పాటింతునని చెప్పుము. అపుడే నీకు రెండవ పాఠము చెప్పెదననెను. శిష్యుడు సమ్మతించెను. "ఈ మేడ ఊరి చివర. కొంత దూరము పోయిన తరువాత గంగ తగులును. అక్కడ పడవవాడు వ్యయములేకనే విద్యార్థులను అవతల గట్టునకు చేర్చును. పోయి అన్నపూర్ణ సత్రములో నుండుము. పొద్దున గంగా స్నానము, విశ్వేశ్వరుని దర్శనము నిత్యము చేసికొనుము. సత్రములో భోజనము చేసి విశ్రాంతి తీసుకొనుము. సాయంత్రము దీపములు పెట్టిన తరువాత ఇక్కడకు పాఠమునకు రమ్ము"ని నియమించెను.

ఐదు నెలలయినది. విజయదశమి దగ్గరకు వచ్చుచున్నది. అన్నపూర్ణ సత్రములో విద్యార్థులందరు పాత పాఠముల వల్లె వేయుచుండిరి. అందరి ప్రవర్తనలో ఏదో

### హారతి పళ్ళెం

కోరికలు భక్తులకు
పూజలు దేవుళ్ళకు

కానుకలు ధర్మకర్తలకు
నైవేద్యం పూజార్లకు
మధ్యన నా వంటిపైన
నిత్యం మంటల కుంపటి!

— బోయ జంగయ్య

క్రొత్త ఆతురత, ఉత్సాహము కనపడుచున్నది. శాస్త్రికి ఈ 4, 5 నెలలలో పరిచయస్థులే తప్ప, స్నేహితులు దొరకలేదు. సాటివారి వలన విశేషములు తెలుసుకొనుచున్నాడు. ప్రతి సంవత్సరము విశ్వేశ్వరాలయ ప్రాంగణములో విద్వత్సభలు జరుగును. ఆ సభలో చదువులు పూర్తి అయినవారికి పరీక్షచేసి పట్టములిత్తురు. ఆ సభ అయిన తరువాత, అన్నపూర్ణాదేవి ఆలయ ప్రాంగణములో రెండవ సభ జరుగును. అందులో వేదము, వేదాంగములైన షట్శాస్త్రములలో ఏదో ఒక విషయము మీద చర్చ జరుగును.

ఈ సభలో అప్పుడే విద్య నారంభించిన చిన్న వాని మొదలు, భాష్యాంతము వరకు చదివిన పండితుని వరకు పాల్గొనవచ్చును. ఈ చర్చలలో విజయవంతముగా పాల్గొనిన వారికిని, మొదటి సభలో బాగుగా ఉత్తీర్ణులైన వారికిని కాశీరాజు, పారితోషికముల నిచ్చును. క్రిందటి సంవత్సరము గోదావరీ ప్రాంతపు ముదిగొండ అగ్రహారము నుండి వచ్చి, మీమాంస శాస్త్రములో గొప్పగా పరీక్ష నిచ్చిన సత్యేశ్వరుడన్న విద్యార్థికి వేయి బంగారు నాణేములు యిచ్చిరట. తన ప్రక్క గదిలో నున్న శరశ్చంద్రముఖోపాధ్యాయునకు రెండవ సభ చర్చలో ఆరు వందల బంగారు నాణెములు బహుమతి వచ్చినది. అతనికి పదునారు ఏండ్లు మాత్రమే. కాని అప్పటికే పంచ కావ్యములు పూర్తిచేసి, తర్కములో సగము వరకు వచ్చెను. దానితోపాటు వేదాభ్యాసము, సాహిత్యము కూడ చదువుచుండెను. శాస్త్రికి ముఖోపాధ్యాయుడన్న గురి. దైనందిన వ్యవహారములలో అతని సహాయము, సలహాలను పాటించుచుండెను. ఇద్దరకు తీరిక అయిన సమయములలో అతని వద్ద సాహిత్యము, వేదము, జ్యోతిషము నేర్చుకొనుచుండెను. ఈ సంవత్సరము తాను గూడ రెండవ సభ చర్చలలో పాల్గొన వచ్చును. కాని తనకు తెలిసిన దెంత? భట్టోజీ దీక్షితుల వారివద్ద వ్యాకరణము, ముఖోపాధ్యాయుల వద్ద చదివినది 3-4 నెలల వరకేగదా! తాను చర్చలలో పాల్గొనగలడా? తనకు మొదటిసారి గదా! తన వాదము సభికుల నాకర్షించునా? తనకు గూడ పారితోషికము వచ్చునా? లేక గాలిలో మేడలు కట్టుచుంటినా? ముఖోపాధ్యాయునికి వలెనే తనకు గూడ ఆరు వందల నాణెములు వచ్చినచో నేమి చేయవలెను? తన గది వరసలో చివర గదిలో నున్న వెంకటావధాని చదువు పూర్తి అయినది. రెండు నెలలలో తిరిగి తెలుగు దేశము పోవుచున్నాడు. అతనికిచ్చి తల్లికి పంపవలెనన్న ఊహ వచ్చెను.

శాస్త్రి గూడ తను చదివిన దంతయు మనసులో పర్విత చర్వణముగ మననము చేయుట మొదలుపెట్టెను. సభలో సాధారణముగ చర్చకై వచ్చెడి విషయములు, దానిమీద ప్రశ్నలు, వాగ్వివాదములను గూర్చి సాటివారినడిగి తెలుసుకొనుచుండెను. వాటిని గూర్చి రోజు నాలోచించుచుండెను. తన మనస్సులో ప్రశ్న వేయుట, దానికి సమాధానము, తిరిగి ప్రశ్నగా నూహమీద నూహగా నుండెను. విజయదశమికై ప్రతీక్షించు శాస్త్రికి తిథులు గడచుట లేదు.

చివరకు విజయదశమి వచ్చినది. మొదటి సభ పూర్తి అయినది. శాస్త్రికి ఆ సభలో పరీక్ష చేయు విధానము, విద్యార్థుల పాండిత్యము చూడగా నాశ్చర్యమయ్యెను. ఇటువంటి విద్వత్సభలో తాను వాదించగలడా? రెండవ సభకు సమయమైనది. అన్నపూర్ణాలయ ప్రాంగణము విశాలమైనది. రెండువేల మంది సుఖముగా కూర్చొనుటకు వీలైనది. గర్భగుడి ముందర శ్రీ చక్ర యంత్రమొక బంగారు పళ్ళెరములో నుంచినారు. ముఖద్వారము నుండి శ్రీ చక్రము వరకు దారి వదిలిరి. వచ్చినవారు సరాసరి శ్రీ చక్రము వరకు పోయి, చక్రమునకు నమస్కరించి, దారికిరువైపుల పోయి కూర్చొనుచుండిరి. ప్రసిద్ధులు, పూర్వ సభలలో జయములు పొందినవారు ముందు కూర్చొనుచుండిరి. శాస్త్రి నమస్కారమయిన తరువాత పోయి సభలో చివరగా కూర్చొనెను.

## వసంత రవళి

ఎక్కడో నిశ్శబ్దం...
తటాలున ప్రబద్ధలయింది!
నిశ్చలంగా వున్న హృదయం
ఝల్లుపడి స్పందించింది!
నయనాలు చంచలమై
దిశ దిశలా దృక్కులు
సారించినయ్!
ఎక్కడో చిగురాకుల చివ్వడి
చిరుగాలి మంద్రంగా కదలిక
కొమ్మ కొమ్మన గువ్వల గుసగుస
కొండ కొమ్మన మేఘం వెళ్తున్న శబ్దం!
అన్నిటి కంటే అందంగా,
శ్రావ్యంగా, మధురంగా
వసంతాన్ని ఆహ్వానిస్తూన్న
అందెల రవళి!

—'నవనీత'

సభ ఆరంభమయినది. రెండు అడుగుల ఎత్తైన, విశాలమైన నలుచదరపు బల్లమీద పరచిన తివాసీ మీద అధ్యక్షుడాసీనుడయ్యెను. విషయ మధ్యక్షుడు నిర్ణయించెను. వాదములో పాల్గొనదలచినవారు సభలో లేచి నిలబడవలెను. అధ్యక్షుని ఆజ్ఞగా–నిలబడినవాడు దారి వెంబడి వేదిక వరకు పోయి తన అభిప్రాయమును వెలిబుచ్చును. దానిని పూర్వ పక్షము చేయదలచినవాడు లేచి నిలబడును. అధ్యక్షుని ఆనతి మీద వేదిక వద్దకు వచ్చి వాదించును. తనకు పూర్వము పాల్గొనిన ఏ వ్యక్తి ప్రతిపాదననైనను తాను ఖండించవచ్చును. ఈ విధముగా జరిగెడు వాద ప్రతివాదనలలో ఒకచోట వేదమునకును, వేదాంగములకున్న సంబంధమును గూర్చి షట్శాస్త్రవేత్త అయిన గంగోపాధ్యాయులు వాదించుచుండెను. ఆయనది నవ ద్వీపము. నవద్వీపము వంగదేశములో పండితులకు ప్రసిద్ధి.-గంగోపాధ్యాయులు ఇరువది ఏండ్లుగా కాశీపుర వాసి. ఆయన క్రిందటి సంవత్సరమే విద్య పూర్తి అయి, పట్టా పుచ్చుకొనెను. ఇంకను వంగ దేశము పోలేదు. ఆయనకున్న ప్రసిద్ధి వలన సభయంతయు నిశ్శబ్దముగా వినుచుండెను.

ఇంతలో సభ చివరనెవరో కుర్రవాడు లేచి నిలబడెను. పది పదకొండేండ్లవాడేమో! వెనుకకు తిరిగి చూచినవారు బయటకు పోవుటకై నిలబడెననుకొనిరి. కాని కుర్రవాడు తాను వాగ్వాదములో పాల్గొనెదనన్న సూచన చేసెను. సభికులలో నాశ్చర్యము, కొంచెము నిరసనము కలిగినది. పండిత జనమెరిగిన గంగోపాధ్యాయులెక్కడ? ఈ తెలియని కుర్రవాడెక్కడ? చాల మంది నవ్విరి. అధ్యక్షుని సంజ్ఞతో వెనుకనున్న శాస్త్రి దారి మీదుగా వేదిక చేరెను. శాస్త్రి పొట్టివాడు. దూరముననున్న సభికులకు శాస్త్రి కనబడుటలేదు. గంగోపాధ్యాయులాతనిని రెండు చేతులతో నెత్తి వేదికపై నిలబెట్టెను. సభికులందరు నవ్విరి.

ఈ రోజులలో ఇంగ్లీషు భాషలోవలె ఆ రోజులలో శాస్త్ర చర్చలన్నియు సంస్కృతములో నుండెడివి. గంగోపాధ్యాయులు వేదములకు, వేదాంగములకున్న శాస్త్రీయ సంబంధమునే వివరించెనుగాని, అంతర్గతమైన తాత్వికార్థమును పరామర్శించలేదు. వేదములందు ఈ సృష్టి యొక్క ఉత్పత్తి, పరిణామము తదంర్గత పరమేశ్వర స్వరూపము వివరింపబడినది. తక్కిన శాస్త్రములన్నియు చివరకు అనగా భాష్యము నందు, ఆ మహార్థ నిర్ణయమునకు దారి జూపును. (సరిగా ఈ కాలము నందు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథమాటిక్స్ ఏ శాస్త్రమందైనను చివరకు సృష్టి రహస్య విపులీకరణమునకే ప్రయత్నము గదా!) శాస్త్రి గంగోపాధ్యాయుల వివరణము మొదలు, భాష్యాంతమీ విషయమును విపులముగా చర్చించి సిద్ధాంతీక

మే నెల కానుక
కొమ్మనాపల్లి గణపతిరావు
వివరాలు వచ్చేవారం


రించెను. తన ఉపన్యాసములో నవ వ్యాకరణ వేత్తల నుండి విరివిగా సూత్రముల నుదహరించెను. ఆంజనేయ స్వామి, రావణబ్రహ్మ, భట్టోజీ దీక్షితులు, పాణిని మొదలైన మహా వైయ్యాకరణుల ప్రధాన సూత్రములను పరంపరగా చెప్పుచున్న శాస్త్రిని చూచిన సభికులు నిశ్శబ్దులు, ఆశ్చర్యచకితులు. పండితులగుటవలన ఆనంద భరితులు. ఈ కుర్రవానికింత వ్యాకరణమెట్లు తెలియునని కొందరు. భట్టోజీ దీక్షితుని ప్రత్యేకముగా చదివిన పండితులు శాస్త్రిని అపర దీక్షితులనిరి. కుర్రవాడు జానెడు లేడు, శబ్ద స్వరూపార్థ నిర్ణయమందు మహా వ్యాకరణవేత్తవోలె సిద్ధాంతీకరించుచుండెను.

చర్చలు ముగిసినవి. క్రమముగా మెప్పులు పొందిన వారిని పారితోషికములందుకొనుటకు వేదిక వద్దకు పిలిచిరి. వచ్చిన ప్రతి వ్యక్తియును తనను గూర్చియు, తన గురువును గూర్చియు, తానెంతవరకు చదివెనో చెప్పి పారితోషికము తీసుకొనవలెను. వరుసలో గంగోపాధ్యాయుల తరుణమరుదెంచెను. తనది వంగ దేశములోని నవ ద్వీపమనియు, తన గురువు పుంభావ సరస్వతియైన విజ్ఞాన భట్టనియు, తనకు షట్శాస్త్రములు పూర్తి అయినవనియు చెప్పి, ఇచ్చిన ఆరు వందల బంగారు నాణెములు పుచ్చుకుని స్వస్థానమునకేగెను. తరువాత పేరు వ్యాకరణము వీరభద్రశాస్త్రి. సభికులందరు కరతాళ ధ్వనులు చేసిరి. శాస్త్రి వేదికనెక్కి తనది యాంధ్రదేశమనియు, తన గురువు భట్టోజీ దీక్షితులనియు, తాను వ్యాకరణ శాస్త్ర విద్యార్థిననియు గొంతెత్తి పలికెను. తనకిచ్చిన వేయి బంగారు నాణెములతో వెనుదిరిగెను.

సభలో కలవరము బయలుదేరినది. భట్టోజీ దీక్షితులు గురువేమిటి? పరోక్ష గురువైన కావచ్చును. ప్రత్యక్ష గురువు పేరు చెప్పవలెనని కొందరు పలికిరి. శాస్త్రి తిరిగి వేదిక నెక్కి, భట్టోజీ దీక్షితులు తనకు ప్రత్యక్ష గురువేనని నొక్కి వక్కాణించెను. పండిత సభ యగుటచే, తక్కిన వ్యక్తుల పారితోషిక గ్రహణమయ్యేడి వరకు సభ యథావిధిగ జరిగెను. శాంతి పాఠముతో సభ ముగిసినది.

ఎవరు నిండ్లకు పోలేదు. అందరును శాస్త్రి వైపు మొగమైరి. అందులో కొందరు యువ విద్యార్థులు శాస్త్రిని చుట్టుముట్టిరి. వందల ఏండ్ల క్రింద చనిపోయిన దీక్షితులు నీకు ప్రత్యక్ష గురువేమిటనిరి. ఎవరో పండితుడు తాను భట్టోజీనని నిన్ను మోసగించుచున్నాడనిరి. "లేదు. నాగురువు భట్టోజీ దీక్షితులే"నని శాస్త్రి పునరుద్ఘాటనము చేసెను. ప్రశ్న మీద ప్రశ్నగా శాస్త్రి చదువు విషయమందరకు తెలిసినది.

కాశీరాజు సౌధమే ఊరి చివర. దానికి 3,4 మైళ్ళ దూరమనగా, అవి అన్నియు రుద్ర భూములు. ఆ ప్రాంతములలో శ్రీ విశ్వేశ్వరస్వామి బంటులైన భూత



ప్రేత పిశాచములు తిరుగుచుండునని ప్రతీతి. రాత్రు లందు వారు మానవాకారములతో సంచరింతురనియు, కర్మ సాక్షియైన సూర్యదేవుని ప్రత్యక్షమున వారి మాయా రూపములు సాగవనియు తెలిసిన విషయమే. చనిపోయిన వారందరు దయ్యములు కారు. వారి వారి పుణ్య పాపములనుభవించుటకు ఉత్తమాధమ జన్మలెత్తు దురు. కాని, నరజన్మలో తీవ్రమైన తీరని వాంఛతో చనిపోయినవారు, పాంచ భౌతికమైన శరీరమును వీడి నను, సూక్ష్మశరీరమును వీడలేరు. సర్వ ప్రాణుల యందలి యంతరాత్మ భగవద్రూపము కదా! యాత్మకు గూడ పరిమితమైన సృష్టి, స్థితి, లయ శక్తులుండును గదా! వారికా సూక్ష్మ రూపముతో నైనను తమ కోరిక లను తీర్చుకొనవలెనను తీవ్ర వాంఛతో బ్రతికెదరు. ఆ వాంఛాపూర్తికై స్థూల శరీరులైన మానవులు చేసెడి చేత లన్నియు చేతురు. మాయా శరీరములను ధరింతురు. సృష్టికి ప్రతి సృష్టి చేతురు. మనుష్యులను చంపను గూడ చంపుదురు. కాని, కాశీ ప్రాంతములందున్న పిశాచములన్నియు ఉత్తమములట! నరహత్య, మాంస భక్షణము మొదలైన క్రూర కృత్యములు సేయవట. దానికి కారణమా ప్రాంతములన్నియు, నీలకంఠ దేవుని విహార భూములగుట వలన. చంద్ర మౌళీశ్వర స్వామి సంస్థానమైన కాశిలో మరణించినవారికి, తిరిగి జన్మ లేదు. కాని ఏ తీరని వాంఛచేనైనా శరీరము వీడినచో, పిశాచ రూపముననో, బ్రహ్మ రక్షస్సు రూపముననో కాశికాపురీ ప్రాంతములలో వసింతురట. ఆ వాంఛా పూర్తితో ప్రాణమునకును, ఆ సూక్ష్మ శరీరమునకును సంకెళ్ళు వదలి, జన్మ రాహిత్యమగును. జీవాత్మ పరమాత్మయైన పరమశివుని చేరును.

శాస్త్రి గురువు భట్టోజీ దీక్షితులే అయివుండ వచ్చును. ఆశ్చర్యము! భట్టోజీ దీక్షితుడు వేదవేదాంగ పారంగతుడు. మహా శివభక్తుడు. వ్యాకరణ సిద్ధాంత వేత్త. ఆయనకు జన్మరాహిత్యమవకపోవుట అసా ధ్యము కదా! ఆయన కాశికాపుర వాసియనియు, తన పాండిత్యమునందు మహాభిమానియనియు, ప్రతి రోజును విశ్వేశ్వరునకు ఏకాదశరుద్రాభిషేకము చేసిగాని భోజనము చేయని నియమము గలవాడనియు ప్రతీతి. ఆయన విషయంలో ఒక చిత్రమున్నది. తక్కిన గురువు లందరకును శిష్య పరంపర యున్నది. మాది విజ్ఞానేశ్వర పరంపర, మాది సోమనాథ శిష్యపరంపర అని యిందును గాని, మాది దీక్షిత శిష్యపరంపర యన్నవారిని మనము చూడలేదు.

ఇది యంతయు శాస్త్రికి— చుట్టు చేరినవారి ప్రసం గమువలన తెలిసినది. సాయంత్రమగుచున్నది. విద్యార్థు లందరు, తిరోహితుడగుచున్న సూర్యదేవున కర్ఘ్యమిచ్చు టకై గంగ యొడ్డున జేరిరి.


మోకాటి బంటి నీటిలో ఆచమనమునకై వంగిన శాస్త్రికి కదలుచున్న నీటిలో ప్రతిఫలించిన మబ్బులు భూత ప్రేతములవలె కనపడెను. నీరు ఎర్రగా నున్నది. నదికి ఎగువ లంక దాటి భూత ప్రేతపిశాచములు రక్త పర్జన్యమిచ్చుచున్నారు కావలెను. తల ఎత్తి ఎర్రని సూర్య బింబమును చూచెను. నల్లని మేఘమొకడు సూర్యుని కడ్డముగా పిశాచమువోలె గాలిలో ఈదుచుండెను.

శాస్త్రి తలలో పిశాచములు నాట్యముచేయుచుండెను. తన గురువు పిశాచమా? ఉత్తమ పిశాచములను బ్రహ్మ రక్షస్సులందురట. తన గురువు బ్రహ్మ రక్షస్సా? అయినచో ఆయన వద్దకు పోయి విద్య నభ్యసించుట ఎట్లు? నిన్నటివరకు చదువుకొనలేదా? ఈ రోజున విద్య త్సృహ వలన శలవు నడిగితిని. రేపు సాయంత్రము పోవలెను గదా? పోవుటా? పోకుండ యుండుటా? తాను భయ పడుచుండెనా? భయ మజ్ఞానమువలన కలుగునందురు. తెలియనంతవరకు నిర్భయముగా చదివితిని గదా! తెలిసిన తరువాత భయమగుచున్నదేమి? అసలాయన బ్రహ్మ రక్షస్సు కాదేమో! పగలు పోయి చూతునా? పగలు రానని గురువునకు మాట యిచ్చితిని కదా! పోయినచో మాట తప్పిన పాపము వచ్చును. అందులో గురువున కిచ్చిన మాట; నరకమునకు వేరొక మార్గ మక్కరలేదు!

గురువు వద్దకు పోవలెను. భట్టోజీ నీకు నాలుగు నెలలలో నాలుగేండ్ల విద్య నేర్పెను. ఇతర చోటు లందట్లు కాదు. నీ వెట్లు నిర్ణయించినను నాకు సమ్మతమే' అనెను. శాస్త్రి మాటాడలేదు.

బాగుగా చీకటి పడినది. గంగలో దూరమున నున్న పడవ లు కనపడుటలేదు. లోని దీపములు నీటిమీద తేలుచున్నవి. గంగ కవతల గట్టున దూరమున పాతి మేర్లలో దయ్యములు కాగడాలతో తిరుగుచున్నట్లున్నవి. శాస్త్రికి అనుమానమైనది. లేక నట్టి మిణుగురు పురు గులా?

శాస్త్రి వసతికి వచ్చెను. భోజనానంతరము పడుము వాల్చెను. రేపు పాఠమునకు పోవుటా? పోక పోవుటా? ఆలోచన తెగలేదు. తనకు భయమగుచున్నదా? భయ మనగా నేమి? భయమాభాస జనితము గదా! ఇక్కడ ఆభాసమున్నది లేదే! ఆయన బ్రహ్మ రక్షస్సే. కాకున్న పగ లెందుకు పాఠము చెప్పడు? నే నడగక పూర్వమే ఆయన విద్య నేర్పెద ననెను. ఆయన కెందుకంత




శాస్త్రి గట్టుమీద విశ్రాంతి తీసుకొనుచున్న ముఖో పాధ్యాయుని వద్దకు పోయి కూర్చుండెను. కొంత సేపిద్దరును మాటాడలేదు. ఇద్దరును ఒక్కటే విషయ మాలోచించుచుండెరి. చివరకు శాస్త్రి ప్రసంగ మారం భించెను. "మిత్రమా!" ఇది శాస్త్రి ముఖోపాధ్యాయుని మిత్రుడని పిలిచినది. బేల అయిన శాస్త్రి 'మనసా' స్నేహితుని కౌగలించుకొనెను. ముఖోపాధ్యాయునికి తెలిసినది. తానాదుకొనకపోయినచో శాస్త్రి యీ బెడద తట్టుకొనలేడు. కుడి చేతితో శాస్త్రి భుజము నిమురుచు "భట్టోజీ దీక్షితుడు బ్రహ్మ రక్షస్సే ననుకొమ్ము. నీ వాయన ప్రియ శిష్యుడవు కదా! నీ కేమియునపకారము సేయడు. చేసెడివాడైనచో నాలుగు నెలలాగునా? ఆయన కెందుకో నీయందు ప్రేమ కలిగినది. అందు వలన విద్యాదానము చేయుట కొప్పుకొనెను. నీవిప్పు డాయనవద్ద విద్యాభ్యాస మాపినచో, దొరికిన మహా కాశమునువదలుకొనెదవు. లేదు. భయ మనెదవా? వేరొక

ఉత్సుకత? నాకు విద్య నేర్పిన ఆయనకేమి వచ్చును? ఆ సౌధములో గురువును తప్ప, ఇంకెవరిని యీ నాలుగు నెలలలో చూడలేదు. ఇంతవరకుతన కనుమాన మెందుకు కలుగలేదు? తనకు విద్యయందున్న ఏకాగ్రత ఇతర విషయముల నాలోచించనీయలేదు. సభలో తన వాద మును మెచ్చినారు. దానికి కారణముగురువు. గురువును వదలుటెట్లు. బ్రహ్మ రక్షస్సు వద్ద విద్య నభ్యసించు టెట్లు? మొన్నటిదాక చదువుకొనలేదా? ఆహా! మన స్సెంత చెడ్డది. బుద్ధిచేత నిర్ణయించినను, తిరిగి ఆవేశపు దారినే పట్టును. తనకసలు భయ మెందుకు? చిన్న వయస్సులో ఇంటిని వదలి కాశికి బయలుదేరలేదా? ఇంత వరకు భయమన్నది ఎరగను. ఇప్పుడీ భయమేటికి?

తాను వ్యాకరణము చదువుకొనుటకు నిశ్చయించుట వలననే కదా ఈ కథ ఇంత వరకు జరిగినది. వెంటనే ఊహ తన "తండ్రి తల్లి" మీదకు పోయినది. సార్వ తమ్మగారన్న ఊరంతయు గౌరవించును. ఆమె ఎట్లు

న్నదో? తమ యింటి పేరు 'వ్యాకరణమువారు' అని ఎట్లు వచ్చినదని అడిగినప్పుడు ఆమె కథ చెప్పెను. తన తాత తాత చదువుకొనుటకు నవద్వీప మేగెనట. తర్క వేదాంత మీమాంస శాస్త్రములయిన తరువాత, వ్యాకరణమునకు సరియైన గురువు లభింపక కాశి కేతెంచెనట. కాశిలో వ్యాకరణ విద్యాభ్యాసారంభమైన మూడు నెలలలో ఆ గురువు మానవుడు కాదనియు, బ్రహ్మ రక్షస్సనియు తెలిసినదట. ఆయన చదువు మాని యింటికి చేరెను. ఆయన పేరు కూడ వీరభద్రశాస్త్రియే నట. "వ్యాకరణము మానిన వీరభద్రశాస్త్రి" యనెడి వారట. అది క్రమముగా "వ్యాకరణము వీరభద్ర శాస్త్రి" అయినది. ఆ పేరే తన తాతగారి పేరు. ఆ పేరే తిరిగి తనకు గూడ పెట్టిరి. ఆయన తన సంతాన మెవరు కాశికి విద్య నేర్చుటకు పోయినను, వ్యాకరణము చదువరాదని నిర్ణయించెనట. అందువలననే తన తండ్రి వేద పండితుడు. తాతగారు తార్కికుడు. ఎవరును వైయ్యాకరణి అయినది లేదు. ఈ కథ నాయనమ్మ వలన వినిప్పుడే తనకు రోషము వచ్చినది. వ్యాకరణము పూర్తిచేయలేని వారగుటచేత తమ వంశమునకు వ్యాకరణము వారని వచ్చినది గదా! తాను వ్యాకరణము చదివి, ఆ పాండిత్యముచేత తమ యింటిపేరు సార్థకము చేయుటవప్పుడే నిశ్చయించెను కదా! ఇప్పుడీ భయ మెందుకు? తన తండ్రి తనను వ్యాకరణాధ్యయనమునకు




కాశికి పంపడనియే కదా— తెల్లవారుఝామున తల్లితో కూడ చెప్పక ఇల్లు వదలినది.

మరల నింకొక ఊహ. తన ముత్తాతగారి తండ్రి భట్టోజీ వద్దనే వ్యాకరణ మభ్యసించుటకు మొదలు పెట్టెనా? తన వంశములో నందరు పూర్ణాయుష్కులట. ఈ మూడు నాలుగు వందల ఏండ్లు భట్టోజీ బ్రహ్మ రక్షస్సుగానే యుండెనా?...

ఊహా తరంగముల మీద తేలియాడుచున్న శాస్త్రిని ఒక తరంగము నిద్రయన్న గట్టునకు చేర్చినది. నిద్రలో గురువు ప్రత్యక్షమయ్యెను. సూర్యబింబమువోలె విద్యా కిరణములు ప్రసరించు మొగమున విషాదమన్న మొగిలు కప్పెను. మేఘ గంభీరమైన ఆయన స్వనములో కంపనము గలిగెను. "నాయనా! నీవూహించినది నిజము. నేను బ్రహ్మ రక్షస్సునై వందల సంవత్సరములైనది. నేను బ్రతికియున్నప్పుడు కాశిలోననే కాదు, యావద్భారత దేశమునందు నాయంత పండితుడు లేడని విఱ్ఱవీగితిని. తోటి పండితులను చిన్న చూపు చూచితిని. చదువుకొనుటకు వచ్చిన విద్యార్థులను నిరాదరించితిని. నాకు సంతానము కలుగలేదు. పుత్ర ప్రేమతోనైన వారికి చెప్పెడివాడనేమో! వయసు మళ్ళిన తరువాత తెలిసినది— నా విద్య నాతోనే అంతరించునని. అప్పుడు తొందరపడి విద్యార్థులకై వెతికితిని. కాని, నా పూర్వ అపఖ్యాతి వలన మేధావులైన శిష్యులు దొరకలేదు. ఇంతలో కాలమాసన్నమయినది. ఆ వాంఛ వాంఛగానే వుండి, నాకీ బ్రహ్మ రక్షస్త్వ మావహించినది. నాయనా! ఇది వదలవలెనన్న విద్యాదానమే శరణ్యము. అప్పటి నుంచి ఈ మాయా సౌధము నిర్మించి రాత్రులందు శిష్యార్థము వేచి, వేచి కన్నులు కాయలు కాచినవి.




ఆడపడుచులకు రక్షణ లేదా?
1978 మార్చిలో రాజధాని నగరంలో ఓ ఆడపడుచు అరెస్టు-పోలీసు స్టేషన్లో పోలీసుల చేతనే ఆమె మాన భంగం-అడుగబోయిన ఆమె భర్తను పోలీసులు చంపడం-ఆగ్రహం చెందిన ప్రజలు పోలీసు స్టేషన్ పై పడటం-పోలీసుల కాల్పులు-ఊరునిండు ప్రాణాల బలి-నగరంలో కర్ఫ్యూ-అసెంబ్లీలో అలజడి-ప్రభుత్వ న్యాయ విచారణ-వైద్య నిపుణుల రిపోర్టు-న్యాయమూర్తి అద్భుతమైన తీర్పు-మొదలైన సంఘటనల ఆధారంగా రాయబడిన - ఉత్తమ నవల
"చీమ మనుషులు" వెల: రూ. 10-00
మీరు చదివారా?
1985 లో తెలుగు విశ్వవిద్యాలయం వారి బహుమతి నందుకున్న చిరంజీవి నవల "బోలో స్వతంత్ర భారత్ కీ జై" వెల: రూ. 30-00
ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
4-1-435, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు-500001.
మరియు విశాలాంధ్ర బుక్ హౌస్ అన్ని బ్రాంచీలు.
పుస్తకం వెల ఎం.ఓ ద్వారా పంపితే పోస్టు ఖర్చులు వి.పి. ద్వారా పంపుతాము

ముస్తాబులో మార్పు!
సరిక్రొత్త
ఆకర్షణీయమైన సీసాలలో
లోధ్ర
బాధారహిత
ఆరోగ్యమును స్త్రీలకు
80 సంవత్సరములుగా
ఇచ్చుచున్నది.
ఉచిత వైద్య సలహాకు
ఈ కూపనును మీ వ్యాధి
వివరములతో పంపండి.
పేరు:
చిరునామా:
PIN


ఏజంట్లు:
శీతారామ జనరల్
స్టోర్స్ ఏజన్సీస్
విజయవాడ —సికిందరాబాద్
కేసరి కుటీరం ప్రైవేటు లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

"మనుష్యులకు ఓలె భూత, ప్రేత పిశాచములకు జ్ఞానము పంచేంద్రియ నియమితము కాదు. అందువలన వారికి ఇతరుల మనస్సులలోని ఊహలు తెలియును. దూర శ్రవణ, దూర దృష్ట్యాది శక్తులుండును. అందువలననే నీ యూహలు నాకు తెలియును. మీ తాత తాత గూడ వందల ఏండ్ల క్రిత మీయూరు వచ్చెను. నీకు వలెనే నా మాయా సౌధము వద్ద నాగెను. నా బ్రహ్మరక్ష స్థితి వదలుటకు సమయ మేతెంచెనని సంతోషించితిని. ఆయన పరమ సూక్ష్మగ్రాహి. మూడు నెలలలో వ్యాకరణమంతయు చెప్పితిని. ఇంక భాష్యమే మిగిలినది. ఆయన పాండిత్యమునకు వరచి, తోటి విద్యార్థులు గురువును జూపమనిరి. ఆయ నియ్యకొనలేదు. వారు పట్టి బాధించి, పగలు నా సౌధమువద్దకు నీడ్చుకొని వచ్చిరి. అది రుద్రభూమి కదా! తోటి వారాయనను హేళన చేసిరి. నీవు ఆయన వద్ద చదివిన నీకు పిశాచత్వము పట్టును; నిన్ను వెలివేతుమనిరి. ఆయన ధైర్యశాలియే గాని, తోటివారి యొత్తిడికి తట్టుకొనలేక, పడమటి దారిగా ఇంటికి పోయెను.

అప్పుడాయన మేనత్త కొడుకు కృష్ణశాస్త్రి కూడ కాశిలో నుండెను. ఆయన మంత్రశాస్త్రము చదివెను. మేనత్త కుమారుని వత్తిడియే సగము కారణము. చదువు మానుటకు ఇద్దరును కలసి కాశి వీడిరి. నేను గూడ దారివెంబడి కొంత దూరముపోయి 'నాయనా! రమ్ము, నీకేమియు నపకారము జరుగదు. జగద్విఖ్యాతమైన పండితుని 'సేతు'నని పలుసారు లరచితిని. నామాట విని వారు పరుగిడ మొదలిడిరి. నేను త్వరగా వారిని చేరబోతిని. కృష్ణశాస్త్రి వెనుదిరిగి మంత్రాక్షతలు జల్లెను. నాయనా! వాటిని దాటు శక్తి నాకు లేదు. సఫలమౌనన్న కోరిక ఛిన్నమైనది. తిరిగి యింటికి పోయి ఇన్ని ఏండ్లును వేచియుంటిని. మధ్యలో నలుగురైదుగురు విద్యార్థులు వచ్చిరి గాని, వట్టి మందమతులు. వారికి ఎన్ని ఏండ్లని చెప్పుదును? నా పాండిత్య రహస్యము లన్నియు వారికి తెలిపిన గాని, నాకు ముక్తి లేదు. నా పూర్వజన్మ పాపమువలన, నా పాండిత్యపు లోతులు శిష్యులకు పూర్తిగా చెప్పుట నా విధి అయినది. మూచితివా! కర్మ ఎట్లు కట్టి కుడుపునో! నర జన్మలో, వచ్చిన విద్యార్థికి వచ్చినంత చెప్పుము. వానికివచ్చినంత వచ్చును. నీ విద్యుక్తధర్మము తీరును. నా ధర్మము నేను చేయక పోవుటవలన మూచితివా! నా శిష్యుని గూడ నాయంత వానిని చేసిన గాని నాకీ పిశాచత్వము వదలదు.

"నిన్ను చూచినప్పుడే, నీలో నీ ముత్తాత తండ్రి పోలికలు కనపడినవి. నీవు వ్యాకరణ శాస్త్రము చదువుటకై వచ్చుచుంటివని తెలియును. మొదటిరోజు పాఠముతోనే తెలిసినది, నీవు నీ పుర్వీకుని వలె సూక్ష్మగ్రాహివని. నిన్నటి విద్వత్సభలో నీ వాదము వింటిని. సరిగా నాకు వలెనే వాదించితివి. నాయనా! ఇంకొక రెండు నెలలలో నిన్ను భాష్యాంత వైయ్యాకరణిని చేసెదను. దానితో నీకు శాస్త్రాభ్యాసము పూర్తియగును. నాకు బ్రహ్మరాక్షసత్వ విముక్తి గలుగును. లేదంటివా- నీవు యింకొక గురువువద్దకు పోయి పది పన్నెండేండ్లు చదివి, విద్య పూర్తిచేసుకొనుము. నేనిట్లే యీ పిశాచత్వము రూపుమాపు శిష్యునికై వేచియుందును. తెల్లవారుచున్నది. ఇక నేనుండరాదు. నిన్ను యింతసేపు నిద్రావస్థలో నుంచితిని; పోవుచున్నాను."

వెనుదిరిగి పోవుచున్న దీక్షితుని భుజము మీది బంగరుటంచు శాలువ జారి గదిలోని దీపపు కాంతికి మెరపు మెరయించెను.

శాస్త్రికి మెలకువ వచ్చెను. కనులు తెరచి చూచెను. గదిలో గురువు లేడు. గవాక్షము నుండి బయటకు చూచెను. ఉషోదయమింకను కాలేదు. బయట నక్షత్ర కాంతి యున్నను గదిలో చీకటిగనే యున్నది. శయనార్థమైన శిలావితర్దిక మీద లేచి కూర్చుండెను. కొడిగట్టుచున్న ఆముదము దీపమును ఎగసెనదోసెను. వచ్చి, చదువుకొనుటకైన వితర్దిక మీద కూర్చొనెను. గదిలోని



మదనాగమనం: చిత్రం: పి. పరిశి నాయుడు

వస్తువులు విస్పష్టమవజొచ్చెను. ఎదురుగా గోడ మీద వ్రాయబడిన గీతా వాక్యమును చదివెను. "స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్" చేసిన ధర్మము స్వల్పమైనను మహా భయమునుండి కాపాడును.

శాస్త్రి యూహ సాగినది. "ఇట్లే అన్ని గదులలోను ధర్మవాక్యములు జేగురు రంగుతో గోడల మీద వ్రాయబడినవి. విద్యార్థులకు ధర్మ నిష్ఠ గలుగుటకే వ్యాఖ్యములు వ్రాసిరి. కృష్ణదేవుడీ వాక్యమును గీతలో కర్మయోగమును గూర్చి చెప్పెను. విద్యాభ్యాసము గూడ కర్మయే గదా! అందులో ఇప్పుడు గురువును బ్రహ్మ రాక్ష సత్వము నుండి విముక్తి కలిగించుట తన విద్యుక్త ధర్మము. లేనిచో గురుద్రోహి నగుదును. చదువు సాగించినచో- గురువు వలన కాకపోయినను, ఇతర పిశాచముల వలన హాని రావచ్చును గదా! వచ్చిన రానిమ్ము. గురువు ఋణము తీర్చుటకే నిశ్చయించితిని. ఆ వాక్యము తన గుండెలోని నిర్ణయము గోడమీద వ్రాసినట్లున్నది. తాను కాశికి వచ్చిన రోజు నుండి రోజును గది తలుపులు తెరిచినప్పుడీ వాక్యమును చదువుచునే యుంటిని గదా! ఆహా! ఈ నాడీ వాక్యములోని యథార్థము తెలిసినది. చదువు వేరు, చదివినదాని యందు మనస్సు రూఢి యగుట వేరు. నిన్నటిదాక ఈ వాక్యము గీతలోని అనేక వాక్యము లలో నొకటి. నేడో? తన జీవిత మార్గమును వెలిగించిన దివిటీ!"

సాయంకాలమయినది. పఠనార్థ మేతెంచు శిష్యునికి మందహాస వదనుడైన గురువు మెట్ల వద్దనే ఎదురయ్యెను. ఆనాటి నుండి రెండు ఘడియలు మాత్రము జరుగు పాఠము మూడు ఘడియలయ్యెను. తన గదికేగు శాస్త్రితో గురువు "నాయనా! ఇకముందర పఠనా కాలము పెరుగును. అర్థరాత్రి, అపరాత్రి వేళ నీవు తిరిగిపోవలసి వచ్చును. ఇక్కడ నున్న పిశాచము లన్నింటిని శాసించితిని. నీ తలమీద ఈగ కూడ వాలదు. గంగ వద్ద పడవవాడు లేకపోయినను, ఏదో ఒక పిశాచము వంతులు వేసుకొని, మానవాకారముతో, నిన్ను గంగ దాటించును. రెండు నెలలలో భాష్యాంతమగును."

శాస్త్రికి రెండు నెలలు పరుగెత్తినట్లయ్యెను.

ఆనాడు మార్గశిర శుద్ధ పూర్ణిమ. సూర్యాస్తమయమగుట యేమిటి, చంద్రుడు బారెడు పైకి వచ్చెను. చంద్రుడు రెండు బారలు పైకి వచ్చువరకు పాఠము చివరకు వచ్చెను. గురువు శాంతి పాఠము చదువు ముందర "నాయనా! ఈ మానవాకారము అతి ప్రయత్నముమీద గాని నిలుపలేకపోవుచున్నాను. నా బ్రహ్మరక్షస్సుతనము వదలుచున్నది. నా పూర్వ పాపము నశించుచున్నట్లున్నది. శాంతి పాఠమైన తర్వాత ఇద్దరము గంగ వద్దకు పోవుదము. నేను గంగా స్నానము చేసి రాక్షసత్వ విముక్తిపొందుదును. దారిలో నా మానవాకారము మాసిపోయినను భయపడకుము. సూక్ష్మ శరీరముతో నీ వెంటనే యుందును. స్నానానంతరమిక నేను నేనుగాను. ఇన్నాళ్లు ధ్యానించిన కపర్దేశ్వరునిలో నైక్యమవుటకై యత్నించెదను. ఇక ఆలసించుటకు సమయము లేదనీ, త్వరగా స్వస్తివాచకము చదివెను.

గురు శిష్యులిద్దరు గంగాభిముఖులైరి. దారిలో పెద్ద అంగలతో నడుచుచున్న గురువును కలియుటకు శాస్త్రి పరుగిడవలసి వచ్చుచుండెను. ముందు నడచుచున్న గురువు క్రమముగా చిక్కని ఆకారము పోయి, మాసిన అద్దములోని ప్రతిబింబమువోలె, మంచులో దూరముగా నున్న యాకారమువోలె మారెను. క్రమముగా ఆ కించిదాకారము గూడ నంతర్ధానమయ్యెను. శాస్త్రి తొణకక, బెణకక గంగ ఒడ్డు చేరెను. తాను గుర్వాజ్ఞ ప్రకారము స్నానమునకై గంగలో దిగెను: తన ప్రక్కన ఎవరో నీటిలో దిగినట్లు నీటి మీద చక్రములు పొడచూపెను. సూక్ష్మశరీరుడైన గురువు స్నాన మారంభించెనని శాస్త్రికి తెలిసెను. పావు ఘడియ కూడ కాలేదు. ఆ నీటి చక్రముల మధ్య నుండి తేజో రూపమొకటి బయలు దేరి, ఆ వెన్నెలలో, సువిస్పష్టముగా విశ్వేశ్వరస్వామి దేవాలయ స్వర్ణ శిఖర కాంతులలో కలసిపోయెను. ఇంక గురువు లేడు. మిగిలినది విశ్వేశ్వరస్వామి!